ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.09.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు, రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో పర్యటిస్తారు.
2. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఎన్‌ఓసీ జారీ చేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని కోరారు.
3. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పర్యటనలో ఆరోపించారు.
4. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి , అంతర్గత కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు.
5. రాష్ట్రవ్యాప్తంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు చేసుకుంటున్నారు.

---------------------------------------------------------------------------------

**రేవంత్ టూర్**

ఈరోజు, రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ మధ్యాహ్నం మద్దూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల , నిర్మాణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ముఖ్యమంత్రి తనిఖీ చేస్తారు. అనంతరం దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాడలో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , దౌల్తాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలిస్తారు. హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించిన అనంతరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి , రోడ్డు మార్గాన కొడంగల్ చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు.

డెస్క్

**ఉత్తమ్**

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఎన్ఓసీ జారీ చేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని కోరారు. న్యూఢిల్లీలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి సమావేశమైన సందర్భంగా ఈ అభ్యర్థన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు , ఇళ్లకు పూర్తి పరిహారం చెల్లిస్తామని , అవసరమైతే నిధులను ముందుగానే జమ చేసేందుకు సిద్ధమని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతోపాటు , రామప్ప–పాకాల కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. పరస్పర సహకారంతో పెండింగ్ అంశాలు పరిష్కరించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

డెస్క్

**తుమ్మల**

రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడితేనే రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి మాట్లాడుతూ .. ముల్కనూరు సహకార సంఘం దీనికి మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. చిన్న , సన్నకారు రైతులకు పంటకు మంచి ధర రావాలంటే సంఘటితం కావడమే మార్గమని చెప్పారు. రసాయనిక వ్యవసాయానికి బదులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని , ఎరువులను తగిన మోతాదులోనే వాడాలని సూచించారు.

డెస్క్

**కొండా బర్తరఫ్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిఫార్సు మేరకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిన్న రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. అలాగే ముఖ్యమంత్రి పలు కీలక నిర్ణయాలు

తీసుకున్నారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగించి గద్వాల విజయలక్ష్మిని ఆ పదవిలో నియమించారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా నేరెళ్ల శారదను నియమించారు. అలాగే , కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ గా గుండు సుధారాణిని నియమించారు.

**డెస్క్**

**హరీష్**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఈ ఉదయం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు.

**బైట్ ...మాజీ మంత్రి హరీష్ రావు...**

**పీటీసీ – మంచిర్యాల**

**బీజేపీ**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి , అంతర్గత కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించడం కాంగ్రెస్ అంతర్గత విషయమైనా , ఆమె కుమార్తె ద్వారానే ప్రభుత్వంలోని అవినీతి బయటపడిందని గుర్తుచేశారు. ఇది 30 శాతం కమిషన్ల ప్రభుత్వమని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకుంటున్నారని విమర్శించారు. సురేఖ బీజేపీలో చేరుతున్నారన్న వార్తలు కేవలం ఊహాగానాలేనని ఆయన కొట్టిపారేశారు.

**డెస్క్**

**పరిశీలన**

హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో 22- A నిషేధిత భూముల నిబంధనలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. రేపు, ఎల్లుండి మహా దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షా శిబిరం ఏర్పాట్లను బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ పరిశీలించారు.

**డెస్క్**

**పొంగులేటి**

ప్రజలకు వివాదాలు లేని భూ రికార్డులను అందించడంతో పాటు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో నిన్న రాత్రి ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రెవెన్యూ , హౌసింగ్, సర్వే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలపై సమీక్ష నిర్వహించిన మంత్రి అనంతరం మీడియాతో మాట్లాడుతూ...

**బైట్ - పొంగులేటి**

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

**యంత్రాలు**

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో కూలీల కొరతను అధిగమించి పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కొత్త యంత్రాలను అందుబాటులోకి తెస్తోంది. షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఈ యంత్రాల పనితీరును పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర , మార్కెటింగ్ డైరెక్టర్ రాహుల్ రాజ్ , హాకా ఎండీ చంద్రశేఖర్ పరిశీలించారు. ధాన్యం శుభ్రం చేసే ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్ , సంచుల్లో నింపే మిషన్ , బస్తాలు ఎత్తే స్టాకర్ యంత్రాల పనితీరును వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ యంత్రాల వల్ల సమయం ఆదాతో పాటు ధాన్యం వృథా తగ్గుతుందని అధికారులు తెలిపారు. ఎక్కువ దిగుబడి వచ్చే కేంద్రాల్లో వీటిని త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

**డెస్క్**

**కేంద్రం**

దేశంలోనే తొలిసారిగా కొర్రమీను విశిష్ట పరిశోధన కేంద్రంను కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని కరీంనగర్ జిల్లా మత్స్య శాఖ అధికారి విజయ భారతి తెలిపారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

**బైట్ - విజయ భారతి**

**పీటీసీ - కరీంనగర్**

**కృష్ణాష్టమి**

రాష్ట్రవ్యాప్తంగా శ్రీక్రుష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉపవాసాలు ఆచరించి , ప్రత్యేక పూజలు చేసి, ఆలయాలను దర్శించుకుంటున్నారు. శ్రీకృష్ణునికి ఇష్టమైన మిఠాయిలు, ఇతర వంటకాలను తయారు చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. శ్రీక్రుష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీక్రుష్ణుడి బోధనలు నేటికీ ఆచరణీయమని గవర్నర్ పేర్కొన్నారు. భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీకృష్ణుడి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

**డెస్క్**

**కృష్ణాష్టమిజిల్లాలు**

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. యాదవ సంఘం భవన ఆవరణలో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి అరిగెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా , వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. చిన్నారులు , విద్యార్థులు శ్రీకృష్ణుడు , గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు.

**పీటీసీ - ఆసిఫాబాద్, సిరిసిల్ల**

**సత్కారం**

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని 100 మంది ఉపాధ్యాయులను సత్కరించనున్నారు. రేపు కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్మాన సభ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి రోహిణి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవ వేడు కలను

రేపు ఘనంగా నిర్వహించనున్నట్లు , జిల్లా విద్యా శాఖాధికారి శ్రీరామ్ మొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**పీటీసీ - సంగారెడ్డి, సిరిసిల్ల**

**వాతావరణం**

ఈరోజు, రేపు, ఎల్లుండి తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**పీఎస్**

**మీట్**

మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాల ప్రకారం కనీస ఛార్జీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఈ ఉదయం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించిన సందర్భంగా ఈ హామీ ఇచ్చారు. ఓలా , ఉబెర్, రాపిడో వంటి అగ్రిగేటర్లపై నియంత్రణకు మార్గదర్శకాలు అమలు చేయాలని , హైర్ వెహికల్ ఛార్జీలు పెంచాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. ప్రైవేట్ వాహనాలకు వాణిజ్య రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.

**పీటీసీ - హైదరాబాద్**

**ట్రైనింగ్**

జపాన్ లో అర్హులైన యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రైవర్ ఉద్యోగావకాశాలున్నాయని , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండి , ఇంగ్లిష్ భాష పరిజ్ఞానం గల 25 ఏళ్లలోపు యువత ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మండెపల్లిలోని అంతర్జాతీయ డ్రైవింగ్ శిక్షణ సంస్థలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణతోపాటు జపాన్ భాషలోనూ తర్ఫీదు ఇస్తారని తెలిపారు.

**పీటీసీ - సిరిసిల్ల**

**వీబీజీ రాంజీ**

నల్గొండ జిల్లాలో వి బి జి రాంజీ కింద పనిదినాలను పెంచాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులను ఆదేశించారు. సెర్ఫ్ కు సంబంధించి పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ స్టిచ్చింగ్ ను త్వరగా పూర్తి చేసి అందించాలని అన్నారు.

**పీటీసీ – నల్గొండ**

**నిరసన**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట బస్టాండులో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ఉదయం నుంచి నిరసన చేపట్టారు. వంటావార్పు కార్యక్రమం చేపట్టి సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రోడ్డుపై బైఠాయించి భోజనం చేశారు.

పీటీసీ, రాజన్న సిరిసిల్ల

**హైడ్రా**

గణేష్ నిమజ్జనోత్సవాలకు సర్వం సన్నద్ధమవుతోందని , కాప్రా చెరువు మినహా నగరంలోని మిగతా అన్ని చెరువుల్లో నిమజ్జనాలకు అభ్యంతరం లేదని హైడ్రా ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. హైడ్రా అభివృద్ధి చేస్తున్న చెరువుల్లో నిమజ్జనాలు అనుమతించడం లేదన్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపింది. నేషనల్ వెట్‌ల్యాండ్స్ జాబితాలో ఉన్న కాప్రా చెరువులో పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ఆంక్షలు ఉన్నాయని, అయితే బేబీ పాండ్‌లో 5 అడుగుల విగ్రహాల వరకు నిమజ్జనానికి వెసులుబాటు కల్పించినట్టు ప్రకటించింది. పెద్ద విగ్రహాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీలకు హైడ్రా సూచించింది.

**డెస్క్**

**గణేష్**

రంగారెడ్డి జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14న ఉత్సవాలు ప్రారంభమై 24న నిమజ్జనం జరగనున్నట్టు తెలిపారు. శోభాయాత్ర

మార్గాల్లో రహదారుల మరమ్మతులు , నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు , బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ లైన్లు తనిఖీ చేయాలని , పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**డెస్క్**

**సీఎం గవర్నర్**

హైదరాబాద్ లోని లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై ఇద్దరి మధ్యా చర్చ జరిగింది.

**డెస్క్**